# మణికొండ ఇఐపిఎల్ అపార్టుమెంట్‌లో అగ్ని ప్రమాదం

- దీపం కిందపడి తగలబడిపోయిన ఇల్లు
- పరుగులు తీసిన అపార్టుమెంట్ వాసులు


అగ్ని ప్రమాదంలో బుగ్గిపాలైన ఇంటి లోపలి దృశ్యం

**నార్సింగి, నవంబర్ 27 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. మూడు రోజుల క్రితమే గృహప్రవేశం చేసిన ఇంటిలో పెట్టిన దీపం ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో ఇల్లంతా తగులబడిపోయింది. మణికొండలోని ఇఐపిఎల్ అపార్టుమెంట్ 9.వ,అంతస్థులో ఓ ఇంటిలో మూడు రోజుల క్రితమే ఓనర్లు గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వెలిగించిన దీపం అలాగే ఉంది. ప్రమాదవశాత్తు అది కిందపడి మంటలు ఎగిసిపడ్డాయి. పెద్ద ఎత్తున మంటలు, పొగ రావడంతో పక్క ఇళ్లలో ఉన్న ప్రజలంతా అపార్టుమెంట్ నుంచి బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేసింది.దీంతో అపార్టుమెంట్ వాసులంతా ఊరిపి పీల్చుకున్నారు. మంటలంటుకున్న ఇల్లంతా దగ్ధమైంది. ఇంట్లోని ఫర్నీచర్ అంతా బూడిద అయ్యింది. ఈ మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



హైదరాబాద్ వార్త

# చెరువులను ఆక్రమించే వారిపై ఉక్కుపాదం

- చెరువుల సంరక్షణలో ఉదాసీనంగా ఉంటే ఉద్యోగం ఊడుతుంది
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక
- ఇరిగేషన్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషనర్
- చెరువులో పోసిన మట్టిని తొలగించి బిల్లులు వసూలు చేయండని ఆదేశం
- చెరువుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం


మణికొండ మున్సిపాలిటీ నెక్‌నాంపూర్ చిన్న చెరువులో జరుగుతున్న ఆక్రమణలు పరిశీలిస్తున్న హైడ్రా కమీషనర్ రంగనాథ్.


చెరువు ఎఫ్‌టిఎల్‌లో జరుగుతున్న పనులను మ్యాప్ ద్వారా హైడ్రా కమిషనర్‌కు వివరిస్తున్న స్థానికులు

**నార్సింగి, నవంబర్ 27 ప్రభాతవార్త :** చెరువుల సంరక్షణలో ఉదాసీనతగా ఉంటే ఉద్యోగం ఊడిపోతుందని ఇరిగేషన్ అధికారులపై హైడ్రా కమీషనర్ రంగానథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మధ్యాహ్నం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నెక్‌నాంపూర్ చెరువును హైడ్రా కమీషనర్ రంగనాథ్ తన సిబ్బందితో కలిసి వచ్చి పరిశీలించారు. ఈ చెరువు కబ్జాకు గురవుతుందని, ఎఫ్‌టిఎల్‌లో మట్టిని పోసి చెరువును కబ్జా చేస్తున్నారని స్థానికులు హైడ్రా అధికారికి ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదుకు స్పందించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ బుధవారం తన సిబ్బందితో కలిసి నెక్‌నాంపూర్ చెరువులను పరిశీలించారు. చెరువుల విస్తీర్ణం ఎంత? ఎంత వరకు కబ్జాలు జరిగాయి? ఎంత మిగిలి ఉంది? చెరువు పక్కనే జరుగుతున్న నిర్మాణాలు ఎవరివి? వారికి ఎంత మేర అనుమతులు ఇచ్చారు? ఎంత కడుతున్నారు? తదితర అంశాలపై ఇరిగేషన్, మణికొండ మున్సిపల్, గండిపేట మండల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు చెరువు మ్యాప్‌ను రంగనథ్‌కు చూపిస్తూ ఎంత మేరకు కబ్జాకు గురైంది? ఇప్పుడు ఎఫ్‌టిఎల్‌ను కబ్జా చేసేందుకు ఓ బడా బిల్డర్ ఏ విధమైన పనులు చేపడుతున్నాడు? గూగుల్ మ్యాప్‌లను చూపిస్తూ వివరించారు. స్వయంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నెక్‌నాంపూర్ చెరువు మొత్తం ఎంత మేర కబ్జాకు గురైందో వివరించిన మ్యాప్‌ను కూడా చూయించారు. చిన్న చెరువు, పెద్ద చెరువు రెండింటిని పరిశీలించారు. పెద్ద చెరువులో గతంలో చేసిన అభివృద్ధి పనులను గూర్చి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో వెలిసిన అక్రమ నిర్మాణాలను రెండు మార్లు జల మండలి, రెవెన్యూ అధికారులు భారీ పోలీసుల బలగాలతో వచ్చి కూల్చి వేయడం జరిగిందని, మళ్లీ నిర్మాణాలు సాగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు రంగనాథ్ దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే ఇరిగేషన్ అధికారులను పిలిచి ఎందుకు ఈ నిర్మాణాలు జరుగుతున్నాయో పూర్తి వివరాలు ఇవ్వాలని, వెంటనే పనులు ఆపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. నెక్‌నాంపూర్ సర్వే నెంబర్ 20.లో ఉన్న ప్రభుత్వ భూమిలో పక్క సర్వే నెంబర్లు వేసుకొని నిర్మాణాలు చేస్తూ కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని సిటిజెన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి ఉపేంద్రనాథ్‌రెడ్డి, ఆరిఫ్‌లు రంగానాథ్ దృష్టికి తీసుకెళ్లారు. ఒకే కాలనీలో నాలా బఫర్ జోన్‌కు ఒకే అధికారి 2.మీటర్ల బఫర్ జోన్ అని ఒక దగ్గర, 9.మీటర్ల బఫర్ జోన్ అని మరో దగ్గర పేర్కొన్నారని రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ డాక్యుమెంట్లు నాకు ఇస్తే సదరు అధికారిపై కఠినమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

**ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన రంగనాథ్ :**

అనంతరం చిన్న చెరువులో ఇరిగేషన్ అధికారులు నిర్మిస్తున్న కట్టడం, చెరువులో పోసిన మట్టిని చూసిన రంగనాథ్ సంబంధిత ఇరిగేషన్ అధికారులపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఇంత పెద్ద ఎత్తున చెరువులో మట్టి నింపుతుంటే ఎందుకు ఊరుకున్నావ్, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగం ఊడిపోతుందని, అరెస్ట్ అవుతావ్ అని హెచ్చరించారు. జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. మొత్తం చెరువు విస్తీర్ణం ఎంత? ఇప్పుడెంత మిగిలింది? చెరువులోకి చొచ్చుకొచ్చి నిర్మించిన నిర్మాణాలు ఎన్ని? మీరు తీసుకున్న చర్యలు ఏమీ? వాటికి సంబంధించిన పూర్తి వివరాలు నాకు అందజేయాలని ఆదేశించారు. చెరువులో పోసిన మట్టిని ఎత్తి, ఎవరు పోశారో వారి నుంచి బిల్లులు వసూలు చేయాలని, అవసరమైతే చట్టపరమైన కేసులు పెట్టాలని సిబ్బందికి సూచించారు. చెరువుల పరిరక్షణకు హైడ్రా వందశాతం పని చేస్తుందని, చెరువులను ఆక్రమించి ఎంత పెద్దవారు నిర్మాణాలు చేపట్టినా కూల్చివేయడం తథ్యమని, గూగుల్ మ్యాప్‌ల ఆధారంగా పూర్తి వివరాలను వెలికి తీసి పకడ్బంధీ చర్యలు తీసుకుంటామని హైడ్రా కమీషనర్ రంగనాథ్ వివరించారు. చెంరువుల కబ్జాలకు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. చెరువుల పరిరక్షణకు పటిష్టమైన ప్రణాలికలు రూపొందించామన్నారు. ఈ చెరువుపైనే అన్ని శాఖల అధికారులు పిలిపించి, పూర్తి ఆధారాలను ముందు పెట్టుకొని ప్రత్యేక సమావేశంను ఏర్పాటు చేస్తానని, ఆ తరువాత బాద్యులపై కఠినమైన చర్యలకు పూనుకుంటానని రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో హైడ్రా అధికారులు, మణికొండ మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్, టిపిఓ సంతోష్‌సింగ్, గండిపేట్ మండల ఆర్.ఐ విక్రమ్‌రెడ్డి, స్థానికులు ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు నిషేదం

-ఎవరైనా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్‌చేయండి

-హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



లింగనిర్ధారణ పరీక్షలపై ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి, డిఎంహెచ్‌వో వెంకటి తదితరులు

**హైదరాబాద్,నవంబర్ 27,ప్రభాతవార్త:** జిల్లాలోని ఆసుపత్రులు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఈమేరకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గర్భస్థ పిండ ప్రక్రియ లింగ నిర్ధారణ చట్టంపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరేట్‌లో లింగ నిర్ధారణ ఫిర్యాదుల కోసం ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005993366 ను ప్రారంభించారు. అనంతరం ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య, ఆరోగ్య అధికారుల కరదీపిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆస్పత్రులు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు దృష్టికి వస్తే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ ఫిర్యాదు చేయాలని అన్నారు. సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటలవరకు ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందన్నారు.అలాగే ఈ టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లలో ప్రదర్శించాలని డిఎంహెహెచ్ఓను ఆదేశించారు. డిసెంబర్ నెలలో జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్ల పనితీరును, తనిఖీ పర్యవేక్షించుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కళాశాలలో లింగ నిష్పత్తి, లింగ వివక్షత పై అవగాహన సదస్సులు ప్రణాళికతో మార్చ్ 2025 వరకు నిర్వహించాలన్నారు. స్కానింగ్ సెంటర్లలో తనఖీ సమయంలో నిర్దిష్ట ప్రశ్నావళి వంద మార్కులకు తయారుచేసి గ్రేడింగ్ విధానం అమలు చేయాలని, పాటించని స్కానింగ్ సెంటర్ల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా స్కానింగ్ సెంటర్ రెన్యువల్, కొత్తవి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసిన 78 స్కానింగ్ సెంటర్ లకు అనుమతి ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో డిఆర్ఓ ఈ వెంకటాచారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.అరుణకుమారి, అడిషనల్ డీసీపీ జి.మనోహర్, డి ఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జె. వెంకటి డిపిఆర్ఓ కలీం, డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ పి.జయమాలిని, డాక్టర్ అంజయ్య, యాక్షన్ ఎయిడ్ ఎన్జీవో సంస్థ ప్రతినిధి వందన, మాస్ మీడియా అధికారి రాములు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాండెడ్ ముసుగులో .. నాసిరకం..!

-నకిలీ విడిభాగాలను అమ్మకాలు జరుపుతున్న ముఠాలు

-ఇతర రాష్ట్రాల్లో తయారీ కోఠీ దుకాణాల్లో అమ్మకాలు

-నకిలీ వస్తువులపై బ్రాండెడ్ కంపెనీస్టిక్కర్లు అంటిస్తున్న వైనం

-మొరాయిస్తున్న వాహనాలు..నష్టపోతున్న వినియోగదారులు



**హైదరాబాద్, నవంబర్ 27,ప్రభాతవార్త:** ఆటో మొబైల్ మార్కెట్‌గా రాష్ట్రంలోనే పేరొందిన నగరంలోని రాంకోఠి,సుల్తాన్ బజార్ మార్కెట్ నకిలీ విడిభాగాల విక్రయాలకు కే ంద్ర బిందువుగా మారుతోంది. ఈ మార్కెట్‌లో పేరొందిన కంపెనీల బోర్డులతో రిటైల్ వ్యాపారాలు ద్విచక్ర వాహనాల విడిభాగాలు దుకాణాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా కొందరు వ్యాపారులు పేరొందిన కంపెనీల పేరిట,నకిలీ నాసీరకం విడిభాగాలను విక్రయిస్తూ అక్రమ ధనార్జనకు పాల్పడుతున్నారు. ఈమార్కెట్‌లో నాసీరకం విడిభాగాల విక్రయాలు జరుగుతున్నట్లు బహిరంగంగా తెలిసినా అధికారుల నిఘా వైఫల్యంతో ఈఅక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. ఫలితంగా ఏది ఒరిజినల్, ఏది నకిలీదో తెలియక వినియోగదారుల జేబులకు చిల్లు పడుతోంది. నాసీరకం విడిభాగాల వినియోగంతో విలువైన వాహనాలు పాడైపోతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇక్కడ సాగుతున్న నకిలీ విక్రయాలపై పలు కంపెనీలకు చెందిన ప్రతినిధుల ఫిర్యాదుల మేరకు తూతూ మంత్రంగా ఆయా దుకాణాలపై దాడులు నిర్వహించి నామమాత్రపు కేసులు బనాయించడం మినహా అక్రమ దందాను పూర్తి స్థాయిలో అరికట్టడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది వ్యాపారులకు వరంగా మారుతోందని మండిపడుతున్నారు.ద్విచక్రవాహనాల విడిభాగాల విక్రయకేంద్రానికి నిలయమైన రాంకోఠి, సులాన్‌బజార్, అఫ్జల్ గంజ్, తదితర ప్రాంతాల్లో విడిభాగాల విక్రయాలు ప్రతిరోజూ జోరుగా సాగుతుంటాయి. సుమారు ఈమార్కెట్‌లలో 400నుండి 500లకు పైగా దుకాణాలు నెలకొల్పడంతో ప్రతి రోజూ కోట్లాదిరూపాయల వ్యాపార లావాదేవీలు సాగుతుంటాయి. నగరశివార్లతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి విడిభాగాలు కొనుగోలు చేసేందుకు ఇక్కడికి వస్తుంటారు. ఇదే అదునుగా భావించిన కొందరు వ్యాపారులు వివిధ బ్రాండెడ్ కంపెనీలకు చెందిన వాటిపేరుతోల నాసీరకం విడిభాగాలను తక్కువ ధరలకు విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.నాసీరకం వాహనాల విడిభాగాలను కొనుగోలు చేసిన వాహనదారులు కొన్ని రోజుల వ్యవధిలోనే తిరిగి తమ వాహనాలు మొరాయించడం మరోసారి మెకానిక్ వద్దకు వెళ్తే సమస్య మరింత పెద్దదిగామారడం తరుచూ జరుగుతోంది. తమకు ఇచ్చి విడిభాగాలు నకిలీవని కొందరు వాహనదారులు ధైర్యంగా కొనుగోలు చేసిన దుకాణదారుడి వద్దకు వెళ్లి అడిగితే తాము గ్యారెంటీ ఇచ్చాముగానీ,నీవాహనంలోనే ఇబ్బందులు ఉన్నాయంటూ తిరి మరల ఇచ్చేదిలేదని తేల్చిచెప్పేస్తున్నారు.చేసేదేమీలేక వాహనదారులు తిరిగి వెళ్లిపోతున్నారు.గతంలో ఆయా కంపెనీల ప్రతినిధులు ఫిర్యాదు మేరకు దాడిచేసిన సంఘటనల్లో నకిలీ విడిభాగాల బాగోతం బయటపడినా వ్యాపారులు ఎలాంటి జంకులేకుండా మోసాలకు పాల్పడుతున్నారు.వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సి న అధికారులు నెలవారి మూముళ్లకు అలవాటుపడి వారిపై చర్యలు తీసుకోవడం లేదంటూ పలువురు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మానసిక ప్రశాంతతను కలిగించే భక్తి సంగీతం


కార్యక్రమంలో పాల్గొన్న అంతర్జాతీయ గాయకరత్న చింతలపూడి త్రినాథరావు, గుడిబండి వెంకటరెడ్డి, కార్యదర్శి ఎం.వి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి

**చిక్కడపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త:** భక్తి సంగీతం మానసిక ప్రశాంతతతో పాటు వత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుందని స్వరకిన్నెర, అంతర్జాతీయ గాయకరత్న చింతలపూడి త్రినాథరావు అన్నారు. బుధవారం రాత్రి చిక్కడపలల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకుని 'భక్తి గీతాలు' కార్యక్రమం నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం.వి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన త్రినాథరావు మాట్లాడుతూ సంగీతం ద్వారా ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులకు చెక్ పెట్టవచ్చన్నారు. గౌరవ అతిథిగా జీవిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుడిబండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. 'సర్వం జగన్నాథం' పేరుతో నిర్వహించిన 'భక్తి గీతాలు' కార్యక్రమం ఎం.వి.రమణకుమారి, ఎంవి. సుబ్బలక్ష్మి స్వరసారధ్యంలో గాయనీగాయకులు మంగళంపల్లి స్వర్ణ, విజయకుమార్, ఎన్.వి.ఖాసీం, వి.ప్రభాకరరావు, కమలాకర్, వేణుగోపాలాచారి, ఉదయ్‌కుమార్ అద్భుతంగా గానం చేశారు.

## బ్యాటరీ బైక్ పేలి అగ్ని ప్రమాదం

-పార్కు చేసిన తొమ్మిది బైక్‌లు దగ్ధం

-తప్పిన పెను ప్రమాదం


రామంతాపూర్ వివేక్‌నగర్‌లో బ్యాటరీ బైక్ పేలి దగ్ధం అయిన వాహనాలు దృశ్యం.

**ఉప్పల్, నవంబరు 27 ప్రభాతవార్త :** రామంతాపూర్ వివేక్‌నగర్‌లో ఒక అపార్ట్‌మెంట్‌లో పార్కు చేసిన బ్యాటరీ బైక్ పేలి అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో అక్కడే ఉన్న మరో ఎనిమిది బైక్‌లు పూర్తిగా కాలిపోయాయి. ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామంతాపూర్ వివేకనగర్‌లోని వైష్ణవి అపార్ట్‌మెంట్‌లో ఉండే గాదేరాజు సుధాకర్ అనే వ్యక్తి మంగళవారం రాత్రి తన బ్యాటరీ బైక్ పార్కు చేసి ఇంట్లో నిద్రపోయారు. అయితే తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఒక్కసారిగా బ్యాటరీ బైక్ పేలి మంటలు చెలరేగాయి. దీంతో అక్కడే పార్కు చేసిన మరికొన్ని బైక్‌లకు మంటలు అంటుకోవడంతో స్థానికులు మంటలను అదుపు చేశారు. మంటల తాకిడికి ఇంటి పై భాగం పూర్తిగా దెబ్బతింది. అద్దెకు ఉండే వ్యక్తులు బ్యాటరీ బైక్ తెచ్చి పెట్టారని, బైక్ పేలడం వల్లే ఈ సంఘటన జరిగిందని వారు పేర్కొన్నారు. స్థానికుల సమాచారంతో ఉప్పల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. మొత్తం 9 బైక్‌లో మంటలలో కాలిపోయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అంబికా రాణిని సన్మానించిన కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్, నవంబర్ 27,ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ ఉద్యోగి గా విధులు నిర్వహిస్తూ క్రీడా రంగంలో సాధించిన విజయాలు గర్వకారణమని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అన్నారు. ఈమేరకు బుధవారం జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో జీహెచ్ఎంసి ఉద్యోగి, విక్టరీ ప్లే గ్రౌండ్ ప్లేయర్, జాతీయ స్థాయి రెజ్లింగ్ క్రీడల్లో బంగారు పతకం సాధించింది. జూడో క్రీడలో ఢిల్లీ నుండి రజత పతకం సాధించిన అంబికా రాణిని అడిషనల్ కమిషనర్ యాదగిరి రావుతో కలిసి కమీషనర్ శాలువతో సన్మానించారు.వచ్చే నెల ఆమె పాటియాల (పంజాబ్)లో ఎన్ఐఎస్ఏ శిక్షణా సంస్థలో సర్టిఫికేట్ కోర్సు కోసం శిక్షణ పొందనున్నారు.

# జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీలో 9 అంశాలకు అమోదం



స్టాండింగ్ కమిటీ సభ్యులతో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఇలంబర్తి తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 27: ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మీటింగ్ బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మొత్తం 9 అంశాలు, ఒక టేబుల్ ఐటమ్ కు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ విజయలక్ష్మి తెలిపారు.ఎస్.ఎన్.డి.పి కింద నాగమయ్య కుంట నాలా రీ మోడలింగ్ రూ.19.34 కోట్లతో పూర్తయినందున మిగులు నిధులతో నాలా పొడిగింపుకు ప్రతిపాదించిన బాక్స్ డ్రెయిన్ నిర్మాణంకు రూ. 3 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు కమిటీ ఆమోదం తెలిపింది. అలాగే హబీబ్ నగర్ నుండి చాంద్రాయణగుట్ట మెయిన్ రోడ్, రియాసత్ నగర్ నుండి హబీబ్ నగర్ వయా పాపా లాల్ టెంపుల్ వరకు రహదారి అభివృద్ధికి జీహెచ్ఎంసీ పరిధిలో గల 174 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.అలాగే ఖైరతాబాద్ జోన్ మెహిదీపట్నం సర్కిల్ మల్లేపల్లి మోడల్ మార్కెట్ బిల్డింగ్ సమీప స్లమ్ ఏరియా నిరుద్యోగ యువత, వెనుకబడిన మహిళలకు సీ.ఎస్.ఆర్ కింద లైట్ హౌస్ కమ్యూనిటీ ఫౌండేషన్ వారి సొంత నిధులతో సెంటర్ ఫర్ స్కిల్లింగ్ అండ్ లవ్లీ హుడ్ ప్రోగ్రాం ద్వారా శిక్షణలు నిర్వహించుటకు ఒక సంవత్సర కాలం పాటు మల్లేపల్లి మోడల్ మార్కెట్ బిల్డింగ్ ను స్వాధీనం చేయుటకు అనుమతిస్తూ సంబంధిత ఏజెన్సీ తో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం. అలాగే ఎఫ్.సి.ఐ గోడౌన్ రోడ్ నుండి చర్లపల్లి రైల్వే సరిహద్దు వయా ఐ.ఓ.సి.ఎల్ నుండి గ్రోసెన్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ వరకు ప్రతిపాదించిన 24 మీటర్ల నుండి 30 మీటర్ల వరకు పెంచడానికి రివైజ్డ్ ప్రతిపాదనలు జీహెచ్ఎంసీ కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ రివైజ్డ్ ఆర్.డి.పి లో 6 ఆస్తుల సేకరణకు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సిఫారసు చేయుటకు కమిటీ ఆమోదం.అలాగే జీహెచ్ఎంసీ పరిధిలోని 150 వార్డులలో క్రీడా కార్యక్రమాల నిర్వహణకు ప్రతి కార్పొరేటర్ డివిజన్ కు రూ.2 లక్షల విలువైన ఆటలు/ క్రీడల మెటీరియల్ అందించడానికి కమిటీ ఆమోదం.అలాగే ఆగస్టు 2024 మాసం జీహెచ్ఎంసి కి సంబంధించిన ఆదాయ, వ్యయాలకు కమిటీ ఆమోదం. అలాగే ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన జీహెచ్ఎంసీ మేయర్ క్యాంపు కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ (బి.నాగరాజు) సేవలు పొడగించుటకు, సికింద్రాబాద్ జోన్‌లో అదనపు పోస్ట్ మంజూరుకు జీహెచ్ఎంసీ అనుమతి/ రాటిఫికేషన్ కు కమిటీ ఆమోదం. అలాగే పోలీస్ శాఖకు చెందిన నాంపల్లి వార్డు 45లో గల పోలీస్ క్వార్టర్స్ మరియు గోషామహల్ బంక్, స్టేడియం, బాస్కెట్ బాల్, బాడ్మింటన్ కోర్ట్ లకు సంబంధించిన 31.39 ఎకరాల భూమిని ఉస్మానియా జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి గాను ఎన్.ఓ.సి జారీ చేయుటకు జీహెచ్ఎంసి సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం. సెప్టెంబర్ 2024 మాసం జీహెచ్ఎంసి కి సంబంధించిన ఆదాయ, వ్యయాలకు కమిటీ ఆమోదం.అలాగే టేబుల్ ఐటమ్‌గా.. కార్పొరేటర్ లకు మెడికల్ రీయింబర్స్ మెంట్ చెల్లింపు కోసం పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం.మెడికల్ బిల్లులు పరిశీలన కోసం ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటుకు స్టాండింగ్ కమిటీ ఆమోదించింది.ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి, స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మహమ్మద్ ముజాఫర్ హుస్సేన్, ఫాహెద్ బిన్ అబ్దుల్ సమద్, మహమ్మద్ ఖాదీర్, మహమ్మద్ నసీరుద్దీన్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, మన్నె కవితా రెడ్డి, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, ఉప్పలపాటి శ్రీకాంత్, సబిహా బేగం, చింతల విజయ్ శాంతి, కంది శైలజ, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, సరోజ, పంకజ, గీత రాధిక, చంద్రకాంత్ రెడ్డి, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, హేమంత్ కేశవ్ పాటిల్, రవికిరణ్, ఉపేందర్ రెడ్డి, వెంకన్న, ఎస్.ఈ రత్నాకర్, వేణుగోపాల్ రెడ్డి, అకౌంట్ ఎగ్జామినర్ వేంకటేశ్వర రెడ్డి, సెక్రటరీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ సాయిబాబా**



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తీసుకుంటున్న నాంపల్లి నియోజకవర్గ సభ్యులు

**ముషీరాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంకు తెలంగాణలో సైతం విశేష స్పందన వస్తోందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ పి.సాయిబాబా స్పష్టం చేశారు. బుధవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో నాంపల్లి నియోజకవర్గ నాయకులు లయీఖుద్దీన్ ఆధ్వర్యంలో మాజిద్ అక్రమ్, మహ్మద్ గౌసుద్దీన్, జుబేదాలు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, యాదగిరిరావు, సుక్రవేది తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్‌కు పెద్దఎత్తున హాజరు కావాలి

**-ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్, నవంబర్ 27 ప్రభాతవార్త:** ఈనెల 29న తెలంగాణ భవన్‌లో నిర్వహించే దీక్షా దివస్‌కు పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. బుదవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన కార్యాలయం వద్ద సనత్‌నగరన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పిందని అన్నారు. ఈనెల 29న మధ్యాహ్నం 2.30 గంటలకు నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్‌ల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్‌లపై బేగంపేటలోని పాటిగడ్డలో గల మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ వద్దకు చేరుకోవాలని తెలిపారు. సుమారు 3వేల బైక్‌లతో ర్యాలీగా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సర్కిల్ వద్దకు చేరుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కొలన్ బాల్‌రెడ్డి, గుర్రం పవన్‌కుమార్ గౌడ్, హన్మంతరెడ్డి, నాగులు, సురేష్ గౌడ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

**తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు**

నూతనంగా తిరుమల తిరుమపతి దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బీఆర్ నాయుడు మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మారేడ్‌పల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ బీఆర్ నాయుడుకు శాలువా కప్పి సత్కరించారు.

## బండిమెట్‌లో బిజెపి సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు స్వీకరిస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

**సికింద్రాబాద్, నవంబర్ 27 ప్రభాతవార్త:** మోండా మార్కెట్ డివిజన్‌లోని బండిమెట్‌లో డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కార్పొరేటర్ ప్రజలకు బీజేపీ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తూ బీజేపీలో చేరి పార్టీకి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు.

**త్వరలో మహిళలకు కుట్టుమిషన్‌ల పంపిణీ....**

జేసీఐ సికింద్రాబాద్, జేసీఐ సికింద్రాబాద్ జూనియర్ ఛాంబర్ చారిటబుల్ వారి ఆధ్వర్యంలో త్వరలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్‌లను ఉచితంగా అందజేయనున్నట్లు మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. బుధవారం ఏబీవీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో డివిజన్‌లో నిర్వహిస్తున్న ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ కార్పొరేటర్ సందర్శించారు. మహిళలు కుట్టుమిషన్‌ల కోసం సెంటర్‌కు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కార్పొరేటర్ కొంతం దీపిక కోరారు.

## సెట్విన్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా కోర్సులలో శిక్షణ : చైర్మన్ గిరిధర్‌రెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి, చిత్రం సంస్థ ఎండి కె.వేణుగోపాలరావు కూడా ఉన్నారు.

**చార్మినార్ నవంబరు 27 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా వివిధ కంప్యూటర్ కోర్సులలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆ సంస్థ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి వివరించారు. బుధవారం పురానీ హవేలీలోని సెట్విన్ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావుతో కలిసి వివరాలు వెల్లడించారు. నిరుద్యోగ యువతీ యువకుల కోసం 46 కోర్సులలో శిక్షణ ఇస్తున్నామని, సెట్విన్.ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుని శిక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. ఎంఎస్. ఆఫీస్, డీటీపీ, జావా, పైథాన్, డాట్‌నెట్‌తో పాటు మరికొన్ని కోర్సులను తక్కువ ఫీజుతో ఆన్‌లైన్ ద్వారా ఆడియో, వీడియో, త్రీడీ, 2డీ యానిమేషన్ ద్వారా స్వల్ప నిడివితో గల వీడియోలను రూపొందించి శిక్షణ పొందే అవకాశం తమ సంస్థ కల్పిస్తోందన్నారు. ఇటీవలే ఈ ఆన్‌లైన్ కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించామని, నిరుద్యోగ యువతీ యువకులు ఎప్పుడైనా, ఎక్కడి నుండైనా సెట్విన్.ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా లాగిన్ అయి కోర్సులలో శిక్షణ పొందవచ్చని అన్నారు. కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఆన్‌లైన్ ద్వారా పరీక్షలను రాయవచ్చని, సర్టిఫికేట్ కూడా పొందవచ్చన్నారు.

## తెలుగు దేశం పార్టీ హయాంలోనే పాతనగరం అభివృద్ధి

**-టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్**
**-చార్మినార్ వద్ద జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు**

**చార్మినార్, నవంబరు 27 ప్రభాతవార్త :**

హైదరాబాద్ పాతనగరానికి రాజ భవనంను తరలించి పాతబస్తీ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించాలనితెలుగుదేశం పార్టీ బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల నాటికి తెలుగు దేశం పార్టీ బలం పుంజుకుని అధికారాన్ని చేపట్టేందుకు సిద్దం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చారిత్రక చార్మినార్ వద్ద బుధవారం ఉదయం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన టిడిపి నాయకులతో కలిసి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గం ఫోర్‌మెన్ కమిటి కోఆర్డినేటర్ నాగు నగేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలు ప్రాంతాలు నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పాతనగరం అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. ఎన్‌టిఆర్ హయాంలో చార్మినార్ పరిసర ప్రాంతాలలో రహదారుల విస్తరణతో పాటు కుడా సంస్థకు కోట్లాది రూపాయల నిధులు కేటాయించి పాతబస్తీకి అభివృద్ధికి బీజం వేశారని ఆయన తెలిపారు. హైదరాబాద్ పాతనగరం అభివృద్ధి కోసం తెలుగు దేశం పార్టీ చిత్త శుద్దితో కృషి చేసిందని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు పాతబస్తీ అభివృద్ధిని విస్మరించాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంఛార్జి పి.సాయిబాబా, మాజీ కార్పొరేటర్ శంకర్ ముదిరాజ్, పార్లమెంట్ నియోజకవర్గం ఫోర్‌మెన్ కమిటి కోఆర్డినేటర్ నాగు నగేష్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టిడిపి సమన్వయ కమిటీ ప్రతినిధులు రవీంద్రచారి సురేందర్, ఎండి అన్వర్, అనూప్, అనిసూల్ రెహమాన్ తెలంగాణ టిడిపి నాయకులు నల్లల కిశోర్, షమీయుద్దీన్ రఫీక్, దినేష్, కప్ప కృష్ణాగౌడ్, కాగడా జోగేందర్ సింగ్, సల్లా రాజ్ కుమార్, వి.వై.శ్రీ కాంత్, కాపర్తి శ్రీ కాంత్, ఎంఎ రెహ్మాన్, వెంకట సాయి వరుణ్, వెంకట రమణ, బి.శ్రీనివాస్, కే.శ్రీనివాస్, వినోద్, సుజాత, నాగరాజు యాదవ్, సలీం, ఎం.యాదయ్య గుప్తా, సల్ల శైలేష్ కుమార్‌తో పాటు పలువురు టిడిపి నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు.



చార్మినార్ వద్ద జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్ గౌడ్

## వికలాంగుల హక్కుల చట్టం-2016ను పటిష్టంగా అమలు చేయాలి

**-డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) జాతీయ అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్**

**చిక్కడపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) జాతీయ అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర మంత్రి డి.శ్రీధర్‌బాబుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఈమెయిల్ ద్వారా పంపించారు. బాగ్‌లింగంపల్లి సంస్థ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 20లక్షల మందికిపైగా వికలాంగులున్నారని, వారికి పరిరక్షణ చట్టం-2016-ఆర్‌పిడబ్ల్యుడి ప్రకారం సకలాంగుల సమానస్థాయి కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలుఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినా ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని, ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేయూత పథకం కింద వికలాంగుల పెన్షన్ రూ.4016 నుంచి రూ.6వేలకు పెంచాలని, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసిలో ఉచిత ప్రయాణ వసతి కల్పించాలని, వికలాంగులకు కేటాయించిన ఉద్యోగాలు క్యాలెండర్ పద్దతిలో భర్తి చేయడానికి వెంటనే ఆదేశాలివ్వాలని, వికలాంగుల హక్కుల చట్టం-2016ను పటిష్టంగా అమలు చేయాలని, ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో ఐదుశాతం కేటాయించాలన్నారు. వెంటనే సమస్యలపై స్పందించాలని కోరారు. వినతిపత్రం ప్రతులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమూరి, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి ఈమెయిల్ ద్వారా పంపించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భారతి, ఉపాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) జాతీయ అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్

## ఎస్సీ వర్గీకరణపై మాలలు న్యాయస్థానాల్లో కేసులు వేయడం అన్యాయం

**సైఫాబాద్, నవంబరు 27 ప్రభాతవార్త:**

ఎస్సీ రిజర్వేషన్ హేతుబద్ధీకరణకు వ్యతిరేకంగా కొంత మంది మాల నాయకులు ఉన్నత న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు వేయడం సామాజిక అన్యాయమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) ఆరోపించింది. వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ఆందోళనలు చేయడం, వితండవాదనలు చేయడం సాంఘిక ఉగ్రవాదమేనని సమితి నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పి.కృపాకర్‌మాదిగ, ఉపాధ్యక్షుడు నాగారం అంజయ్యమాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ తదితరులు మాట్లాడుతూ వర్గీకరణ కోరుకునే ఆయా కులాల సంఘాల నాయకులు, వ్యక్తులు డిసెంబరు 14వ తేదీలోగా ఏక సభ్య కమిషన్ ముందు మాదిగ, ఇతర ఎస్సీ-ఎ, బి గ్రూపుల కులాల ప్రతినిధులు, వ్యక్తులు పిటిషన్లు దాఖలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తాము దాఖలు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని, కాని మాల సంఘాల నాయకులు ఉన్నత న్యాయస్థానాలకు వెళ్ళి వ్యాజ్యాలకు దిగడం వల్ల వెనుకబడిన కులాలకు అన్యాయం చేయడమేనని వారు ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్‌కు సుప్రీంకోర్టు అమోదం తెలిపినప్పటికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి డిసెంబరు 1న మాలల గర్జన కార్యక్రమానికి పిలుపునివ్వడం సిగ్గుచేటని మేడి పాపయ్యమాదిగ విమర్శించారు. ఈ సమావేశంలో ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర, నాయకులు చింత స్వామిమాదిగ, గెలవయ్య, జ్యోతి, మురళి తదితరులు పాల్గొన్నారు.



ఏక సభ్య కమిషన్‌కు అందజేసిన ఫిటిషన్‌లను చూపుతున్న సమితి నాయకులు

## భారతీయ నృత్యాలు ఆధ్యాత్మికతను కలిగిస్తాయి

**-ప్రసిద్ధ నృత్యగురువు నిర్మలా ప్రభాకర్**



నృత్యకళాకారులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, నవంబరు 27 ప్రభాతవవార్త:**

భారతీయ నృత్యాలు ఆధ్యాత్మికతను కలిగిస్తాయని ప్రసిద్ధ నృత్యగురువు నిర్మలా ప్రభాకర్ అన్నారు. నల్లకుంటలోని శృంగేరి శంకరమఠం సౌజన్యంతో ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి పాలపర్తి సంధ్యారాణి, రాఘవ కూచిపూడి నాట్య సంగీత కళానికేతన్ సంయుక్త ఆధ్వర్యంలో 'కూచిపూడి నృత్య ప్రదర్శన' కార్యనరకమం జరిగింది. నాట్యగురువు సాయి శ్రావ్య శిష్యబృందం సభ్యులఉ లాస్య, ఈశా, గౌరి, తేజ, కీర్తి, శ్రద్ద, తన్విక, శ్రీసాయి, శ్రావ్య తదితరులు ప్రదర్శించిన కార్యక్రమంలో నిర్మలా ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అవకాశం, అభిరుచి కల్పిస్తే ప్రతి ఒక్కరు తమతమ కళలలో రాణిసానతరని, తల్లిదండ్రుల ప్రోత్సాహం అందుకు ప్రధాన కారణం అని అన్నారు. పిల్లలకు నృత్య, సంగీత సాహిత్యాలలో ప్రోత్సహిస్తే సాధికారతను సాధిస్తారన్నారు. ఫలితంగా మన సంస్కృతి పరిఢవిల్లుతుందన్నారు. కీర్తి పురస్కారగ్రహీత, ప్రముఖ కవి రఘుశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళారంగ ప్రముఖులు మద్దాళి రఘురామ్, లక్కరాజు నిర్మల, కొండపల్లి నరసింహారావు, కె.సాయిశ్రావ్య తదితరులు పాల్గొన్నారు. ముందుగా గణేశకౌతం, మదురాష్టకం, మహాలక్ష్మి అష్టకం, గిరిజా కల్యాణం తదితర నృత్యాంశాలు ప్రదర్శించారు.

## బస్తీ దవాఖానాను కార్పొరేటర్ ఆకస్మిక తనిఖీ



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త:**

గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ బుధవారం గాంధీనగర్‌లోని బస్తీ దవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంటువ్యాధులు, జ్వరాలతో ఇబ్బందిపడి కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన చికిత్స పొందలేని పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో పరిస్థితులను, చికిత్స కోసం వచ్చే రోగులకు అందుతున్న సౌకర్యాలపై స్థానిక టిఆర్టీ గ్రౌండ్ ఆవరణలోని బస్తీ దవాఖానాను పరిశీలించారు. డాక్టర్ ప్రవళికతో కార్పొరేటర్ దవాఖానాలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవాఖానాకు వచ్చే రోగులకు అవసరమైన రక్తపరీక్షలు, మధుమేహం. రక్తపోటు పరీక్షలు నిర్వహిస్తున్న విధానాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఇంకా కావాల్సిన సదుపాయాల కొరత ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, నేతలు సంయుక్త రాణి తదితరులున్నారు.

## కార్తీక మాసోత్సవం సందర్భంగా "భక్తి గీతాలు'

**చిక్కడపల్లి, నవంబరు 27 ప్రభాతవార్త:**

రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 27న కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకుని 'భక్తి గీతాలు' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం.వి.రమణకుమారి, ఎంవి. సుబ్బలక్ష్మి వివరించారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలోని కళాలలిత కళావేదికలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వరకిన్నెర, అంతర్జాతీయ గాయకరత్న చింతలపూడి త్రినాథరావు హాజరవుతారని, గౌరవ అతిథిగా జీవిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుదిబండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. 'సర్వం జగన్నాథం' పేరుతో నిర్వహించే 'భక్తి గీతాలు' కార్యక్రమం ఎం.వి. రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి స్వరసారధ్యంలో గాయనీ గాయకులు మంగళంపల్లి స్వర్ణ, విజయకుమార్, ఎన్.వి. ఖాసీం, వి.ప్రభాకరరావు, కమలాకర్, వేణుగోపాలాచారి, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొంటారన్నారు.

## తమ కుటుంబాన్ని కిడ్నాప్ చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

**- ప్రాణ రక్షణ కల్పించాలని సిఎంకు విజ్ఞప్తి**



సమావేశంలో మాట్లాడుతున్న ఉజ్వల

**సైఫాబాద్, నవంబరు 27 ప్రభాతవార్త:**

తాము కష్టపడి సంపాదించుకున్న ఆస్తులపై కన్నేసి, తమ కుటుంబాన్ని కిడ్నాప్ చేసి హత్యచేయడానికి ప్రయత్నించిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని ఒక బాధిత కుటుంబం సిఎం రేవంత్‌రెడ్డి, డిజిపికి విజ్ఞప్తి చేశారు. కోకాపేట నివాసులైన బాధిత దంపతులు ఉజ్వల, మహేష్ బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందితులపై వారం రోజులుగా నార్సింగ్ పోలీసులు కేసు నమోదు చేయకుండా ఉన్నతాధికారుల జోక్యంతో జాప్యం చేస్తున్నారని, తమ ప్రాణాలకు ముప్పు ఉందని, తగిన రక్షణ కూడా కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాంపల్లిలోని సెల్స్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ వాసవి, ఆమె భర్త రామగుండం పోలీస్ కమిషనర్ మిట్టె శ్రీనివాసులు తమ సెల్‌ఫోన్‌లను హ్యాక్ చేసి కోకాపేటలో తాము ఉంటున్న తమ ప్లాట్‌లోకి ఈ నెల 20వ తేదీన నలుగురు కానిస్టేబుల్స్‌తో చొరబడి తమ కుటుంబాన్ని కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించారని ఉజ్వల ఆరోపించారు. వికారాబాద్ జిల్లాలో తమకు ఉన్న 13 ఎకరాల 16 గుంటల భూమిని వాసవి తనపేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని, ఇందుకు వెంటన్ బయలుదేరి రావాలని వేదించారని ఆమె ఆరోపించారు. దీంతో ఉజ్వల వారికి తెలియకుండా 100 ఫోన్ చేయడంతో పోలీసులు, మీడియా రావడంతో తాము బయపడ్డామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై నార్సింగ్ పోలీసులకు 20వ తేదీన ఫిర్యాదు చేశామని వారం రోజులు గడిచినా పోలీసులు కేసులు నమోదు చేయకుండా జాప్యం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. తక్షణమే వారిపైన కేసులు నమోదు చేసి తమ కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని కోరారు. తమ కుటుంబానికి ఏదైనా ప్రాణహాని జరిగితే పోలీసులే బాధ్యత వహించాలని, అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఉజ్వల హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎపి ఎరుకల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మోహన్‌కుమార్ ధర్మ తదితరులు పాల్గొన్నారు

## భండారి లేఔట్ కాలనీలో హైడ్రా కమిషనర్ రంగనాధ్ పర్యటన.

**నిజాంపేట్, నవంబర్ 27, ప్రభాతవార్త**

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ భండారి లేఔట్ కాలనీకి హైడ్రా కమీషనర్ రంగనాధ్ బుధవారం విచ్చేశారు. ఈ సందర్భంగా తుర్కచెరువు (నిజాంతలాబ్)ను పర్యవేక్షించడం జరిగింది. కట్టకి అనుకుని ఉన్న ఒక షెడ్‌ను రెండు రోజుల్లోగా తీపించాలని చెప్పటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్ట పైన నుంచి ఔట్లెట్ చూసి మొత్తం చెరువు సర్వే చేపించి మునిసిపల్ రెవెన్యూ అగ్రికల్చర్ అన్ని సంస్థలు కోఆర్డినేట్ చేసి ఇస్తారని వాళ్లకేమన్న ఇబ్బందులు ఉంటే ఇక్కడ ఉన్న కమ్యూనిటీ కోరిక మేరకు పర్సనల్‌గా హైడ్రా సహకరించి చెరువును పరిరక్షించి రెండు నెలల్లో కార్యాచరణ రూపొందేలా మళ్ళీ వచ్చి చూసి సిఎస్ఆర్ ఫండ్ కమ్యూనిటీ సహకారంతో చెరువును ప్రజలకు ఒకమంచి వాతావరణం ఉండి నీటి సమస్య లేకుండా ఉండేలా ఇస్తారని చెప్పారు. కట్టకి అనుకుని ఉన్న షెడ్ రేకులు రెండు రోజుల్లో కమీషనర్, ఎమ్మార్వో వారి సహకారంతో తీపించి తెలుపమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మునిసిపల్ కమీషనర్ సాదర్ అలీ, స్థానిక మున్సిపల్ 27 వ వార్డ్ మహిళా కార్పొరేటర్ ఎల్లం బాయి జ్యోతి గారు భండారి లేఔట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహారెడ్డి, బాచుపల్లి ఎమ్మార్వో, ఆర్ఐ, సర్వేయర్, అగ్రికల్చరల్ స్టాఫ్, ఎన్ఎంసి స్టాఫ్, కాలనీ సంక్షేమ సభ్యులు పాల్గొన్నారు.



భండారి లేఔట్ కాలనీలో పర్యటిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాధ్

## ఇందిపార్కు సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**హైదరాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త:**

విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా గురువారం పలు ప్రాంతాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సైఫాబాద్ డివిజన్ -1 ఏడీఈ వినోద్‌కుమార్ ఓప్రకటనలో తెలిపారు. 11కెవి మెయింటనెన్స్, ఎబి స్విచ్చెస్, ట్రీ కటింట్ వర్క్స్, మరమ్మతు పనుల చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందిరాపార్కు సబ్‌స్టేషన్ గోషాల ఫీడర్ పరిధిలోని లోయర్ టాంక్‌బండ్ ఏరియా, అంబేద్కర్ భవన్, గోశాల ఏరియా, రజక్ కాలనీ, సర్దార్‌జీ పంప్‌హౌజ్, తాతానగర్, సింగారి బస్తీ ఏరియాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు ఇందిరాపార్కు సబ్‌స్టేషన్ పరిధిలోని కవాడిగూడ ఫీడర్ పరిధిలో గల మారియట్ హోటల్ ఎదురుగా ఉన్న ఏరియా, కవాడిగూడ పెట్రోల్‌పంప్, కొత్తబజార్, హనుమాన్ టెంపుల్ ఏరియా, సంధ్యాబార్, పద్మశాలికాలనీ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**బేగంబజార్, నవంబర్ 26ప్రభాతవార్త:**

దూల్‌పేట్ 11 కెవి విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం10గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బేగంబజార్ సిబిడి ఎ.డి.ఇ వెంకటేశ్వర్లు తెలిపారు. మినిస్టేడియం, బాలరాంగల్లీ, దూల్‌పేట్ తదితర ప్రాంతాలు, జాలి హన్‌మాన్ 11 కెవి విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల 30 నిమిషాల వరకు జాలి హన్‌మాన్, బడిగల్లీ, మహంకాళాటెంపుల్, జుంగురుబస్తీ, సీతాల్‌మతా టెంపుల్, హెచ్‌పి పెట్రోల్‌పంపు విద్యుత్ సరఫరాను తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. కాగా దూల్‌పేట్ ఓహెచ్ 11కెవి ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు మంగళ్‌హాట్, అమర్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుంద ని, ఆర్‌కె పేట్ 11కెవి విద్యుత్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 3గంటల సాయంత్రం 5 వరకు మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్, అజారీహోటల్, బిలాల్‌మజీద్, గంగా బౌలి, బంగ్లాదేశ్‌బస్తీ తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బేగంబజార్ సిబిడి ఎ.డి.ఇ వెంకటేశ్వర్లు తెలిపారు.


**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION AT RED HILLS, HYDERABAD.**
**ABR/CF. No. M/HYD/523 OF 2024**

Between: -
**M/s. Suman Chit Fund Pvt. Ltd.** ...Disputant
AND
**KRANTHI KUMAR G & Others** ...Opponents

**1. KRANTHI KUMAR G,** S/O VIJAY KUMAR .G, A/A 44 YEARS, SENIOR ASST, EMP CODE: 2575301, NATIONAL CADET CORPS, TELANGANA GIRLS BATTALION NCC, J-89, ROBERT LINES, LAL BAZAR, SECUNDERABAD ....Opponent No.1
**2. MEENAKSHI D** D/O KAMAL SINGH. D A/A 46 YEARS, STAFF NURSE, EMP CODE: 2567596, GANDHI HOSPITAL, MUSHEERABAD, SECUNDERABAD ....Opponent No.2
**3. RAMA KRISHNA P** S/O RAM BABU. P A/A 40 YEARS, SENIOR ASST , EMP CODE: 2575302, NATIONAL CADET CORPS, 3-5-906/B , HIMAYATHNAGAR CROSS ROADS, HIMAYATH NAGAR, HYDERABAD ....Opponent No.3
**4. RANJEET SINGH** S/O KISHAN SINGH (LATE) A/A 44 YEARS SENIOR ASST, EMP CODE: 2580087, NATIONAL CADET CORPS, PLOT NO.115 , 2ND FLOOR, ARUNDEEP COMPLEX, MANOVIKAS NAGAR, AKBER ROAD, SECUNDERABAD ....Opponent No.4
**5. SWAPNA G** W/O KRANTHI KUMAR. G A/A 44 YEARS, FLAT NO-201, B - BLOCK, ROYAL RESIDENCE, JAYABERI PARK COLONY, KOMPALLY, MEDCHAL, HYDERABAD ....Opponent No.5

Please take notice that the above dispute is filed against you for Recovery of **Rs. 803449.00** (Rupees Eight Lakh Three Thousand Four Hundred Forty-Nine Rupees zero Paise Only) and the same is posted **28-12-2024** for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Red Hills, Near Niloufer Hospital, Hyderabad At 12:00 P.M if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)

**Foreman / Branch Manager**
**M/s. Suman Chit Fund (P) Ltd**
**Daily Chits Branch,**
Abids, Hyderabad.



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION AT RED HILLS, HYDERABAD.**
**ABR/CF. No. M/HYD/522 OF 2024**

Between: -
**M/s. Suman Chit Fund Pvt. Ltd.** ...Disputant
AND
**SUNNY KUMAR D & Others** ...Opponents

**1. SUNNY KUMAR D,** S/O VENKATESH .D, A/A 33 YEARS, POLICE CONSTABLE PCNO. 7118, DEPT OF POLICE, CHIKKADPALLY POLICE STATION (TRAFFIC), CHIKKADPALLY, TRIMALGHIRY, HYDERABAD ...Opponent No.1
**2. SANTOSH G,** S/O. SATYANARAYANA .G, A/A 34 YEARS POLICE CONSTABLE P.C.NO:5701, DEPT OF POLICE CHIKKADPALLY POLICE STATION (TRAFFIC), CHIKKADPALLY, HYDERABAD ...Opponent No.2
**3. VIJAY SINGH P,** S/O RAM SINGH .P, A/A 38 YEARS, POLICE CONSTABLE PC.NO: 9923, DEPT OF POLICE CHIKKADPALLY POLICE (TRAFFIC), CHIKKADPALLY, HYDERABAD ...Opponent No.3
**4. KAMAL SHETTI KUMAR,** S/O DASHARATH .K, A/A 33 YEARS POLICE CONSTABLE PC NO:7155, DEPT OF POLICE FALAKNUMA POLICE STATION, FALAKNUMA, HYDERABAD ...Opponent No.4

Please take notice that the above dispute is filed against you for Recovery of **Rs. 188870.00** (Rupees One Lakh Eighty-Eight Thousand Eight Hundred Seventy Rupees zero Paise Only ) and the same is posted **28-12-2024** for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Red Hills, Near Niloufer Hospital, Hyderabad At 12:00 P.M if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)

**Foreman / Branch Manager**
**M/s. Suman Chit Fund (P) Ltd**
**Ranigunj Branch,**
Ranigunj, Secunderabad.



**PUBLIC NOTICE**
**DOCUMENTS MISSING**

It is brought to the notice of general public that our clients **(1) Smt. Pushpa Mallorker,** W/o Late Mallorker Hemanth Kumar and **(2) Palash Mallorker,** S/o Late Mallorker Hemanth Kumar both permanent R/o H.No. 5-4-1142 (Old no. 5-4-84/2A), Sharda Nagar Phase-3, Vanastalipuram, Ranga Reddy District and are presently residing in Lotus Block - 506, K.P.R Divya Prabhas Enclave, Nizampet, Hyderabad and in due course of transit from their permanent address to present address on 11-09-2024 have lost Original Registered Sale Deed bearing Document No. 9486 of 1995 dated 25-09-1995 with respect to property bearing H.No. 5-4-1142 (Old no. 5-4-84/2A), Sharda Nagar Phase-3, Vanastalipuram, Ranga Reddy District which was purchased by Mallorker Hemanth Kumar(husband and father of 1st and 2nd of our clients respectively) during his life time.

That above referred original Sale Deed is lost by our clients on 11-09-2024 and inspite of their best efforts they are unable to trace the same and if anyone come into possession of the same, they are kindly requested to promptly surrender the same to our clients i.e., **Smt. Pushpa Mallorker or to Palash Mallorkerboth** R/o Lotus Block-506, K.P.R Divya Prabhas Enclave, Nizampet, Hyderabad OR TO **Sudhakar Rao Kulkarni, Rajesh Kulkarni and Rakesh Kulkarni** Advocates having office at H.No. 5-1-193, Jambagh, Hyderabad - 95 (+91-9959360401, +91-7799116901, +91-9885792197)

**SUDHAKAR RAO KULKARNI (2938)**
**RAJESH KULKARNI**
**RAKESH KULKARNI**
**ADVOCATES**
H.No. 5-1-193, Jambagh, Hyderabad-95
**9959360401, 7799116901, 9885792197**
**AP/80-A/1976-77, TS/963/2010, TS/1258/2016**



**IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT : HYDERABAD.**
**O.S No. 3281 Of 2024**

Between:
**Smt Madhugani Babitha & others** ...Plaintiffs
AND
**TO WHOM SO IT MAY CONCERN & another** ...Defendants
**To,**
**WHOM SO IT MAY CONCERN** ...Defendant No.1

Sir,
Please take notice that the plaintiffs filed above Suit for declaration to declare the plaintiffs herein are as the legal heirs of the deceased Madhugani Nagesh. The above suit is posted to **02-12-2024 at 10.30 A.M.** for summons to all concern, if any person or persons have any objections or any claims they may appear before the said court on the date and time. If you fails to appear on the said date and time, the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)

**Sd/- Kasoju Yadagiri**
**(AP3045/95) Advocate**
Sri Sai Nilayam, 9-1-33/29/A, Langerhouse, Hyderabad-8.
**Cell: 9848827443**



**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE XIX SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD**
**E.P. No. 10 of 2023**
**IN**
**O.S. No. 97 of 2022**

Between:
**Gautam Chand** ...Decree Holder
AND
**Future Retail Limited (Heritage Super Market)** ...Judgment Debtor

To,
**Future Retail Limited** (Heritage Super Market), Rep. by its Directors, Having its office at Ground Floor, Plot No. 19, Sy. No. 199, Sanjeevaiah Nagar Co-op. House Building Society, Akbar Road, Thokatta, Sikh Village, Secunderabad Cantt., Hyderabad - 500009.

Please take notice that my client i.e. Mr. Gautam Chand has filed the present EP for Attachment and Sale of the Movable Articles. In the above mentioned EP, the movable articles are brought for sale to realize the Decree Debt of **Rs. 7,39,801/-**. Please appear before the Hon'ble Court on **02-12-2024** personally or through your counsel failing which the matter will be decided in your absence on merits.

(By Order of Hon'ble Court)

**Sd/- ASHISH SAMAT**
**Advocates**
(Counsel for the Decree Holder)
H.No.1-8-54/1/1, 2nd floor, Above Pharma Plus, Sindhi Colony, P.G. Road, Secunderabad - 500003.
**Ph +919885085951**

## చిరు వ్యాపారస్తుల సంక్షేమానికి కృషి : డైరెక్టర్ కృష్ణ



డైరెక్టర్ మాదారం కృష్ణను సన్మానిస్తున్న చిరు వ్యాపారస్తులు

**మలక్ పేట ,నవంబర్ 27, ప్రభాతవార్త:**
చిరు వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమాన్ని కృషి చేస్తామని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదారం కృష్ణ పేర్కొన్నారు. మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్లో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మాదారం కృష్ణను పలువురు చిరు వ్యాపారస్తులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాను అంద జేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి వారి అభ్యున్నతికి పాటుపడతామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారస్తులు వెంకటేష్ , ప్రభు, రాజు ,నరేష్ ,విట్టల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక నివాసితులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలి : కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి




సి ఐ కి వినతిపత్రం సమర్పిస్తున్న శ్రీవాణి

**హుడాకాంప్లెక్, 27 నవంబరు ప్రభాతవార్త:** భగత్‌సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ లో బంగ్లాదేశిల చొరబాట్లను అరికట్టాలని సరూ ర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి సరూర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ బస్తీల్లో స్థానిక నివాసితులకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడా నికి కార్డన్ సెర్చ్ నిర్వహించాలని ఇన్‌స్పెక్టర్ ని కోరారు.

## కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి



మజీదు గల్లీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, నవంబరు 27 ప్రభాతవార్త:** లింగోజిగూడ డివిజన్ లోని ప్రతి కాలనీలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధ వారం మజీదు గల్లీలో పర్యటించి స్థానిక సమస్యలను, సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ మాట్లాడుతూ గతంలో వేసిన యుజిడి నేటి అవసరాలను తీర్చలేకపోతున్నందున నేటి అవసరాలకు అనుగుణంగా 8 ఇంచుల పైపులైన్ల నిర్మాణం చేపట్టిన తర్వాతే సిసి రోడ్డు నిర్మా ణం చేపడుతున్నామని అన్నారు. దుకాణ దారులు వాహన దారులకు ఇబ్బంది కలిగించేలా సామాగ్రిని రోడ్డుపై పెడితే చర్య లు తప్పవని హెచ్చరించారు. లింగోజిగూడను సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్య క్రమంలో జలమండలి ఎఇ పవిత్ర, కాలనీవాసులు శ్రీధర్‌గౌడ్, జీవన్‌రెడ్డి, రాములు గౌడ్, కృష్ణ, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, రోహి త్‌రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోటుప్రసాద్ మరణం పార్టీకి తీరని లోటు




ఆర్.ఎన్.ఆర్ కాలనీలో నివాళులర్పిస్తున్న నాయకులు

**హయత్‌నగర్, నవంబరు 27 ప్రభాతవార్త:** సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడిగా పనిచేస్తున్న పోటు ప్రసాద్ ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, పార్టీ ఎల్.బి.నగర్ ఇంఛార్జీ సామిడి శేఖర్‌రెడ్డి అన్నారు. రావినారాయణరెడ్డి కాలనీ, హయత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయాలలో నాయకులు బుధవా రం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థి విభాగం మొదలుకుని, తెలంగాణ ఉద్యమం వరకు ఎన్నో పోరాటాలలో ప్రసాద్ చురుకైన పాత్ర వహించారని గుర్తుచేశారు. స్వంత ఆస్తు లన్నీ కరిగిపోయినా కమ్యునిస్టు ఉద్యమాలను మాత్రం వీడలే దన్నారు. ఆయన కుటుంబమంతా పార్టీకి సేవలు చేసారని గురు చేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి పార్టీని అభివృద్ధిలోకి తీసుకువచ్చిన ప్రసాద్‌ను పార్టీ శ్రేణులు ఆద ర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల యాదిరెడ్డి, పబ్బతి లక్ష్మణ్, అజ్మీర్ హరిసింగ్‌నాయక్, శేషరాజు, శ్రీదేవి, కర్నెఅరుణ, వెంకట్ పాల్గొన్నారు.

### భక్తి పారవశ్యంలో ముంచెత్తిన అయ్యప్ప స్వామి మహాపడి పూజ

**సైదాబాద్, నవంబరు 27 ప్రభాతవార్త:**
సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి నివాసంలో బుధవారం శబరిగిరీషుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు శబరిగిరీషుడిని కొలుస్తూ పాడిన పాటలు అందరిని భక్తి పారవ శ్యంలో ముంచెత్తాయి. అయ్యప్ప మాలధారులతో పాటు స్థానికు లు పెద్ద ఎత్తున తరలివచ్చి పడిపూజను తిలకించారు. పడిపూజ అనంతరం అన్నదానం నిర్వహించారు.



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని హైద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

# మందకృష్ణ మాదిగ కు 24 గంటల్లోపు క్షమాపణలు చెప్పాలి

- లేని పక్షంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
: వీ హెచ్ పి ఎస్ జాతీయ కోర్ కమిటీ చైర్మన్ గోపాల్ రావు

**మలక్ పేట ,నవంబర్ 27, ప్రభాతవార్త:**
వికలాంగుల హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు 24 గంటల్లోపు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య క్షమాపణలు చెప్పకపోతే వికలాంగుల కార్పొరేషన్ కార్యాల యాన్ని ముట్టడిస్తామని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీ య కోర్ కమిటీ చైర్మన్ ఎల్. గోపాల్ రావు హెచ్చరించారు. బుధ వారం మలక్ పేట్ నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సంక్షేమ శాఖ భవనం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ పెంపు కోసం పోరాడిన మంద కృష్ణను విమర్శించడం క్షమించరాన్ని నేరమని , వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య, జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందె రాంబాబులు మాట్లాడుతూ మందకృష్ణ కు క్షమాపణలు చెప్పకపోతే డిసెంబర్ 3న జరిగే వికలాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్పొరేషన్ లో సుమారు 30 మంది ఉద్యోగులు లేరని, వారి పేరు చెప్పి నెలకు రు. రెండు లక్షలు తీసుకుంటున్న చైర్మన్ ముత్తినేని వీరయ్య మందకృష్ణ మాదిగను విమర్శించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే క్షమాపణలు చెప్పకపోతే చైర్మన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ, పెద్దపల్లి సత్యనారాయణ, భవాని చౌదరి, గోవర్ధన్, పంతంగి మం గమ్మ తదితరులు పాల్గొన్నారు



మలక్ పేట వికలాంగుల సంక్షేమ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విహెచ్ పిఎస్ నాయకులు అందె రాంబాబు తదితరులు

## దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : మాజీ మంత్రి మహమూద్ అలీ

**మలక్ పేట ,నవంబర్ 27, ప్రభాతవార్త:**
దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం అజంపుర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈనెల 29వ తేదీన మలక్ పేట నియోజకవర్గం అక్బర్ బాగ్ దిల్ కుశ ఫంక్షన్ హాల్ లో చావుని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హయ్యత్ హుస్సేన్ హబీబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, కంటి వైద్య శిబిరాలను నిర్వహించనునట్లు తెలిపారు. ఈనెల 29 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు 11 రోజులపాటు దీక్షా దివాస్ కార్యక్రమా న్ని పురస్కరించుకుని మలక్ పేట నియోజకవర్గంలో వివిధ కార్యక్ర మాలను నిర్వహించనునట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికా రంలో ఉన్నప్పుడు మంచి పథకాలను తీసుకువచ్చి రాష్ట్రాన్ని కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ చేసిన త్యాగాలు, ఉద్యమాలతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని తెలిపారు .కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి ఆజం అలీ, మలక్పేట్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ్ తీగల అజిత్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ భూమేష్ ,మాజీ కార్పొరేటర్ సామా ప్రభాకర్ రెడ్డి, గ్రేటర్ కార్యదర్శి బాబు సుదర్శన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లయక్ అలీ, డివిజన్ అధ్యక్షులు హయ్యత్ హుస్సేన్ హబీబ్, పగిళ్ల శ్రీనివాసరెడ్డి, నాయకులు గౌర శశిధర్ ,బాబు ఖమార్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి మహమూద్ అలీ చిత్రంలో ఆజం అలీ, తీగల అజిత్ రెడ్డి, హయ్యత్ హుసేన్ హబీబ్ తదితరులు

# షిరిడి సాయిబాబాపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

**ఎల్‌బినగర్, నవంబరు 27 ప్రభాతవార్త :** షిరిడి శ్రీ సాయినాధుడు ఒక మతానికి మాత్రమే చెందిన వాడని వస్తున్న ఆరోపణలలో ఎలాం టి వాస్తవం లేదని, ఇకపై అలాంటి ఆరోపణలు చేసిన వారికి తగిన బుద్ది చెబుతామని షిరిడిలోని శ్రీ సాయిబాబా సంస్థాన్ సిఈఓ గోరక్ష మహదేవ్ గాడిల్కర్ హెచ్చరించారు. షిరిడి సాయిబాబాపై వస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తూ షిరిడి సాయి భక్త ఐక్య వేదిక ఆధ్వర్య ంలో నాగోల్ దేవకి కన్వెన్షన్‌లో బుధవారం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న షిరిడి సాయిబాబా మందిరాల నిర్వహక కమిట సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హజరై న గాడిల్కర్ మాట్లాడుతూ షిరిడిలో శ్రీ సాయిబాబా సంస్థాన్ ద్వారా కొన్ని వేల మంది ప్రజలకు మూడు పూలట అన్నదానం చేయడం తోపాటు, అంతర్జాతీయ స్థాయిలో రెండు ట్రస్ట్ ఆసుపత్రులు ద్వారా కేవలం రూ.పదికే చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. అదే విధం గా పేద విద్యార్థుల ఉన్న చదువులకు సాయం అందిస్తున్నామని, ట్రస్ట్ ద్వారా విద్యాసంస్థలను నెలకొల్పి పేద విద్యార్థులకు అతి తక్కువ ఖర్చుతో ఉన్నత విద్య అందిస్తున్నామన్నారు. సాయినాదుడి పేరుతో షిరిడితోపాటు దేశవ్యాప్తంగా ఎంతో మంది కుటుంబాలు, వ్యాపారులు, పిల్లలను వదిలివేసి సేవలు చేస్తునానరని, అలాంటి సాయినాధుడిపై కొంత మంది అసత్య ప్రచారాలు చేసి భక్తుల మనో భావాలు దెబ్బ తీస్తున్నారని, బాబా ఒక మతానికి చెందిన వాడు కాదని, మరాఠ సుచరితలో పేర్కొన్నారని తెలిపారు. ఎంతో మంది రుజువు చేశారని తెలిపారు. అదే విధంగా హజ్ యాత్రికులు తాము విరాళాలు ఇస్తున్నామని కూడా నిజం కాదని, ఇలాంటి అసత్య ఆరోప ణలకు సాయిబాబ భక్తులు ఏమాత్రం అధైర్యపడవద్దని సూచించారు. సాయిబాబాపై వస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బాబా భక్తులకు ధైర్యం నింపేందుకు ఏర్పడ్డ షిరిడి సాయి భక్త ఐదక్య వేదిక అధ్యక్షుడు మంచికంటి ధనుంజయ, కార్యదర్శి పివి సాయి, కోశాధికారి గుండా మల్లయ్యలను ఆయన అభినందించారు. తన తల్లిదండ్రుల గురించి ఒక బిడ్డకు మాత్రమే ఎలా తెలుస్తుందో తాను ఆరాదించే దైవం గురించి ఒక భక్తుడికే తెలు స్తుందని హైకోర్టు రిటైర్ట్ జడ్జి చంద్రకుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐక్య వేదిక సభ్యులు శ్యామ్ కుమార్, కె.సాయిబాబా, శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతు, వెంకట్రామ్‌రెడ్డి, ఈశ్వర మ్మ,రవీంద్రబాబు, సాయిబాబా, ప్రసాద్‌రావు, హరిప్రసాద్‌రావు, మైనంపల్లి ప్రసాద్, అనిల్, సాయి శ్రీనివాస్, చంద్రకుమార్, భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




షిరిడి సాయి భక్త ఐక్య వేదిక సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీ సాయిబాబ సంస్థాన్ సిఈఓ గోరక్ష మహదేవ్ గాడిల్కర్ తదితరులు

## ఉర్సూకు వచ్చే వారి కోసం టాయిలెట్లు నిర్మించాలని వినతి



కార్తీక్‌రెడ్డిని కలిసిన పహాడీషరీఫ్ దర్గా ముజావర్లు

**సరూర్‌నగర్, నవంబర్ 27 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పహాడీషరీఫ్ గ్రామంలో వందల సంవత్సరాల చరిత్ర ఉన్న చారిత్రక బాబా షర్ఫుద్దీన్ దర్గాపై ఇక్కడికి వచ్చే వారి సౌకర్యార్థం టాయిలెట్ల నిర్మా ణానికి సహకరించాలని దర్గా ముజావర్లు బిఆర్ఎస్ యువ నాయకు డు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డిని కోరారు. బుధవారం పహాడీ గ్రామ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు మెంబర్ నాసర్ అవల్లీ ఆధ్వర్యంలో దర్గా ముజావర్లు ఫీర్జాదా ఫరీదుద్దీన్ తదితరులు శ్రీనగర్ కాలనీకి తరలివెళ్ళి కార్తీక్‌రెడ్డి ని కలిసారు. ఈ సందర్భంగా గతంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, యువ నేత కార్తీక్‌రెడ్డిలు దర్గా అభివృద్ధికి, షెడ్డు నిర్మా ణం, రహదారి తదితర సౌకర్యాల కల్పించడాన్ని గుర్తు చేసి కృతజ్ఞ తలు తెలిపారు. అయితే త్వరలో ఉర్సు ఉత్సవాలు జరుగనున్నం దున వేలాది మంది పహాడీషరీఫ్ దర్గాకు వస్తారనీ ఈ నేపథ్యంలో దర్గాపై శాశ్వతంగా 12 టాయిలెట్లు నిర్మించాలని నిర్ణయించామని వారు పేర్కొన్నారు. ఈ మేరకు సహకరించాలని వారు కార్తీక్‌రెడ్డిని కోరారు.కార్యక్రమంలో పహాడీ మాజీ సర్పంచ్ మిరాజ్ ఖాన్, అసద్ బాబా, మొయిన్ బాబా, ఇర్ఫాన్, ఫరాన్, ఇమ్రాన్, జహంగీర్ పాష తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కెటిఆర్‌తో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బేటి



మాజీ మంత్రి కేటీఆర్‌తో బేటి అయిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, నవంబరు 27 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్, మాజీ మంత్రి కేటిఆర్‌తో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండా రి లక్ష్మారెడ్డి బేటి అయ్యారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ కోసం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన కృషి అభినందనీయమన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గం అభి వృద్ధికి లక్ష్మారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

### ఫుట్‌పాత్‌ను ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు

సైదాబాద్, నవంబరు 27 ప్రభాతవార్త: ఫుట్‌పాత్‌ను ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని కోరుతూ బిజెపి నాయకులు సంగోది పరమేష్ కుమార్ మలక్‌పేట సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. సైదాబాద్ కాలనీలోని సూర్యప్రభ అపార్ట్‌మెంటు ముందు ఉన్న ఫుట్‌పాత్‌పై ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న చెట్టును అదే అపార్ట్‌మెంటులో నివసించే ఒక వ్యక్తి తొలగించాడని, అంతేగాకుండా ఫుట్‌పాత్‌ను కూడా ధ్వంసం చేసి కారు పార్కింగ్ కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నాడని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన మలక్‌పేట డిప్యూటీ సిటీ ప్లానర్‌కు ఫిర్యాదు చేశారు.

### ఎమ్మెల్సీపై కఠిన చర్యలు తీసుకోవాలి : లింగాల హరిగౌడ్

**సైదాబాద్, నవంబరు 27 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ రహమత్ బేగ్‌పై మేయర్ విజయలక్ష్మి చేసిన ఫిర్యాదుపై పోలీసులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ డిమాండ్ చేశారు. సీజ్ చేసిన దుకాణాలను ఎమ్మెల్సీ దౌర్జ న్యంగా తెరిపించినప్పటికీ, పోలీసులు ఎమ్మెల్సీ పట్ల మెతక వైఖరి అవలంభించడం సరికాదన్నారు. సామాన్యులకు ఒక న్యాయం ఎంఐ ఎం నేతలకు మరో న్యాయం ఉంటుందా అని ఆయన మండి పడ్డా రు. పోలీసులు వెంటనే చర్య తీసుకోకపోతే బిజెపి ఆందోళన కార్యక్ర మాలు చేపడుతుందని హెచ్చరించారు.

### ఆసుపత్రికి తరలిస్తున్న గుర్తు తెలియని వృద్ధుడు మృతి

**సరూర్‌నగర్, నవంబర్ 27 ప్రభాతవార్త:** రోడ్డు పక్కన తీవ్ర అస్వస్థత తో బాధపడుతున్న గుర్తు తెలియని ఓ వయో వృద్ధుడిని చికిత్స నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిం ది. ఇన్స్‌పెక్టర్ సుధాకర్ కథనం ప్రకారం శ్రీశైలం రోడ్డులోని ఎర్రకుం ట క్రాస్ రోడ్స్‌లో మంగళవారం సాయంత్రం సుమారు 75 నుండి 80 సంవత్సరాల వయస్సు ఉన్న ఓ వృద్ధుడు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా సమాచారం అందుకున్న బాలాపూర్ పోలీసులు అక్కడికి చేరుకొని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే మా ర్గమధ్యలోనే సదరు వృద్ధుడు తుది శ్వాస విడిచాడు. కాగా మృతి చెం దిన వృద్ధుడిని గుర్తించిన వారు బాలాపూర్ పిఎస్‌లో/ఫోన్ 871257 8850, 8712662366కు సంప్రదించాలని ఇన్స్‌పెక్టర్ కోరారు.



మహేశ్వరం నియోజకవర్గంలోని హర్షగూడలో జరిగిన పదునెట్టాంబడి అయ్యప్ప స్వామి మహా పడి పూజోత్సవానికి హాజరై పూజలు చేస్తున్న నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ (సరూర్‌నగర్, ప్రభాతవార్త)



బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కెటిఆర్‌ను జూబ్లీహిల్స్‌లోని కార్యాలయంలో కలిసిన మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి తదితరులు (సరూర్‌నగర్, ప్రభాతవార్త)

## హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మలారెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్ నవంబర్ 27 ప్రభాతవార్త**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ సురాజ్ నగర్ కాలనీలో బుధవారం అర్ధం శ్రీనివాస్,మరియు అర్ధం లక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ఓపెనింగ్ కు ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి హాజరై కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మన ఆరోగ్యం అనేది మనం ఉదయం తీసుకునే మంచి బ్రేక్ ఫాస్ట్ మీద ఆధారపడి ఉంటుందని ప్రతిరోజు శరీరానికి కావలసిన న్యూట్రిషన్ సురక్షితంగా బరువు తగ్గించుకోవడం సురక్షితంగా బరువు అదుపులో ఉంచుకోవడం రోజు మొత్తం ఉత్సాహంగా ఉండడం ఈ యొక్క హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ వలన ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, స్థానిక కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్,పూజారి శంకరయ్య, మర్రి మహేందర్ రెడ్డి, మేతరి దర్శన్, గుండా ధనరాజ్, జొన్నాడ సుదర్శన్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, యాట శేఖర్ రెడ్డి, రమేష్ కుమార్, తదితరులు మహిళలు పాల్గొన్నారు




# స్టడీటూర్‌లతో విద్యార్థులకు ఎంతో మేలు

**హయత్‌నగర్, నవంబరు 27 ప్రభాతవార్త:**
స్టడీ టూర్‌లతో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని, భవిష్యత్తు నిర్మాణానికి చరిత్ర అధ్యయనానికి ఉపయోగపడతాయని హయత్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సిహెచ్.ప్రసాద్ తెలిపారు. కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం సాలార్ జంగ్ మ్యూజియానికి చారిత్రక విజ్ఞాన యాత్రకు వెళ్లారు. నిజాంలు, ఫ్రాన్స్. పోర్చుగ్రీస్, డచ్, ఇంగ్లీష్ కాలం నాటి చారిత్రక పనిముట్లు, వస్తువులు, అవశేషాలు, విగ్రహాలు, శిల్పకళా సందపను క్షుణ్ణంగా పరిశీలించారు. వారి జీవన విధానానికి సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో చరిత్ర విభాగం అధ్యాపకులు డా.వెంకటేశ్వర్లు, డా.పి.నాగేంద్ర, నాక్ కోఆర్డినేటర్ డా.ఇందిర పాల్గొన్నారు.




సాలార్‌జంగ్ మ్యూజియానికి వెళ్లిన విద్యార్థులతో అధ్యాపకులు

## త్వరలోనే కమ్యూనిటీ హాలు నిర్మించి, పార్కును అభివృద్ధి చేస్తా: నవజీవన్‌రెడ్డి, కార్పొరేటర్

**హయత్‌నగర్, నవంబరు 27 ప్రభాతవార్త:**
హయత్‌నగర్ పాతగ్రామంలోని అన్మగల్ బస్తీలో త్వరలోనే కమ్యూనిటీ హాలు నిర్మించడంతో పాటు పార్కును సైతం అభివృద్ధి చేస్తామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన అన్మగల్ బస్తీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, కమ్యూనిటీ హాలును నిర్మించాలని, పార్కును అభివృద్ధి చేయాలని కోరగా... అధికారులతో సమీక్షించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో అన్మగల్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెనిగె కుమార్, సభ్యులు బోదరవి, బోద యాదయ్య, దుబ్బాక యాదగిరి, గంగాని నగేష్, గంగాని శ్రీను పాల్గొన్నారు.



సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్

### డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి: ఎంగల యాదగిరి

**సరూర్‌నగర్, నవంబర్ 27 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలనే డిమాండ్‌తో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో డిసెంబర్ 1వ తేదీన తలపెట్టిన మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ వర్గీకరణ పోరాట కమిటీ నాయకుడు ఎంగల యాదగిరి కోరారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు జరిగే సింహ గర్జనకు కార్పొరేషన్ నుండి మాల మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, వివిధ రంగాల్లో ఉన్న వారు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కామ్రేడ్ పోటు ప్రసాద్ మృతి తీరని లోటు: సిపిఐ

**సరూర్‌నగర్, నవంబర్ 27 ప్రభాతవార్త:**
సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ హఠాన్మరణం పార్టీకి తీరని లోటని బాలాపూర్ మండల సిపిఐ నేతలు విచారం వ్యక్తం చేశారు. బుధవారం కుర్మల్‌గూడలోని ఇందిరానగర్‌లో పోటు ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విప్లవ భావాలకు ఆకర్షితులై కార్మిక, కర్షకులకు అండగా నిలిచిన ప్రసాద్ లేని లోటు పార్టీకి తీర్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముకుందంగారి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు జర్పుల శివనాయక్, బాలకృష్ణ, ముత్యాలు, హనుమంతు, రాములు, చెన్నయ్య, భాస్కర్, వీరస్వామి, నాగరాజు, శ్రీను, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



నివాళులరి ్పస్తున్న బాలాపూర్ మండల సిపిఐ నాయకులు,

## ప్రజల కోసం పనిచేసే వారికి గుర్తింపు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్, నవంబరు 27 ప్రభాతవార్త :**
ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ గంధం నాగేశ్వర్‌రావు, ఉప్పల్ డివిజన్ సీనియర్ నేతలు జెట్ట కిషోర్, అన్య బాలకృష్ణ, పిల్లి నాగరాజు, అల్వాల నాగరాజు, కడిగె శేఖర్ తదితరుల ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ బిఆర్ఎస్ పార్టీ నేతలు, పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

## టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుతో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ భేటి



బిఆర్ నాయుడును సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు

**ఉప్పల్, నవంబరు 27 ప్రభాతవార్త :** టిటిడి చైర్మ న్ బిఆర్ నాయుడును బుధవారం ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బేటి అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధికి బిఆర్ నాయుడు తగు కృషి చేస్తారని తెలిపారు. ఆలయ పవిత్రతను కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, జిల్లా అధికార ప్రతినిధి రాంప్రదీప్, పుప్పాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.